# అదృష్టం ఆమడదూరం

రచన: సూరిబాబు

రెండు నిముషాలు ఆ స్టేషనులో ఆగి రైలు వెంటనే బయలుదేరింది. ఇంతవరకూ ప్లాటుఫారంమీద నిదురపోతున్న కుక్క, వులిక్కిపడి లేచి, చికాకుగా మొరిగి మళ్ళీ పడుకునే ప్రయత్నంలో వుండగా, రైలు ఒక్కసారి బిగ్గరగా కూత బెట్టింది. కూత తగ్గగానే బయలుదేరింది. కుక్కకి కోపంవచ్చి, బిగ్గరగా మొరుగుతూ తను కూడా రైలు వెంట ప్లాటుఫారం చివ్వరదాకా పరుగెత్తింది. రైలు పోయింది, కుక్క మిగిలిపోయింది.

బిస్కెట్లు అమ్మే సాహెబు అలవాటుగా ఊలవేయగానే కుక్క అతని దగ్గరకు పరుగెత్తుకుంటూ వెళ్ళి, బిస్కెట్ల వంక ఆశగా చూస్తూ, జాలిగా మొరిగి బ్రతిమాలుతున్నట్టు ముఖం పెట్టి, చనువుగా తోకాడించింది. సాహెబుకి రోజూయీతతంగం మామూలేగా, చిరునవ్వుతో,

'ఇంకా నాస్తా కాలేదా?' అని కుక్కని అడిగాడు.

'లేదుగా ?' అన్నట్టు కుక్క మూలిగింది.

బొమికలాంటి బిస్కట్టు దాని ముందర పడేసి సాహెబు టీ స్టాల్ కు నడిచాడు. అతను వెళ్ళిన దిక్కు వంక కుక్క ఒక్క క్షణం చూసింది. మరుక్షణం ఆ బిస్కెట్టుకు స్వాహా చేసింది. ఇంకా ఆకలి తీరలేదో ఏమో ? ఆశగా ప్లాట్ ఫారం కలయ జూచింది. ఒకే ఒకవ్యక్తి ప్లాట్ ఫారంమీద నిలబడి వున్నాడు. పరుగెత్తుకుంటూ అతని దగ్గరకు వెళ్ళింది. తినడానికి ఏమైనా పెట్టమని ప్రార్థించింది. అతనేం మాట్లాడ లేదు. చెయ్యి జాపాడు. కుక్క ఒక్కక్షణం సందేహించింది. ధైర్యం చేసి దగ్గరకు వెళ్ళింది. అతను ఎంతో ప్రేమగా తలనిమిరాడు.

'నువ్వు మిగిలావన్నమాట' అని తనలో తను అస్పష్టంగా అనుకున్నాడు

ఇంతవరకూ టీ స్టాల్లో కూర్చున్న ముసలి పోర్టరు రాధే శ్యాం అతని దగ్గరకువచ్చి సూట్ కేసు తీసుకున్నాడు. ఇద్దరూ స్టేషను బయటకు వచ్చి నిలబడ్డారు. అక్కడ ఒకే ఒక టాంగా వుంది. ఆ బండీ తోలే లక్ష్మణ సింహ దిగులుగా శూన్యంలోకి చూస్తున్నాడు.

రాత్రి నుంచి యింతవరకూ ఆరురైళ్లు వెళ్ళాయి. ఎందరో దిగారు ఎందరో ఎక్కారు. కాని తనకే యింతవరకూ ఒక్కబేరంకూడా తగల్లేదు. ఇంట్లో ఆడది అసలే నలతగా వుంటోంది. ఏపూట బేరం లేకపోతే ఆపూటే పిల్లలు తను పస్తుపడుకోవాలి. తిండిలేని వాళ్ళకి యీ పిల్లలెందుకో ? ఈ పిల్లలు పుట్టారు తన యింటిది రోగిష్టి మనిషి అయి పోయింది. తను తెచ్చే నాలుగు డబ్బుల్తో, గుర్రం బ్రతకాలి, సంసారం గడవాలి రోగిష్టి వాళ్ళకు మందూ మాకూ కావాలి. గుర్రం అమ్మేసి సైకిలు రిక్షా కొనుక్కుంటే ? సైకిలు రిక్షా తుర్రువాళ్లు తొక్కాలి. తన బ్రతుకు మూడు వంతులు యీ గుర్రం బండలోనే గడచిపోయింది, ఇంకొక రెండు సంవత్సరాలు ఓపిక పడితే పెద్దవాడు అక్కరకు వస్తాడు... కాని ఏం లాభం ? ఆవేళకు ఆడపిల్ల పెళ్ళీడుకు వస్తుంది.

స్టేషనులోకి వెళ్ళి ఒకకప్పు చా త్రాగివస్తే ? ఈలోపల ఏదైనా బేరంవస్తే ? ఐనా బేరం ఎక్కడనుండి వస్తుంది ? ఈ రైల్లో ఎవరూ దిగినట్టు లేరు. దిగితే యీపాటికి వచ్చేసే వారేగా ? ఈస్టేషనులో పడిగాపులు పడి వుంటే ఏంలాభం ? బజారులో వెళ్లికూర్చున్నా నాలుగు బేరాలు వస్తాయి. ఇంకొక పావు గంటలో పార్శెలు బండీ వస్తుంది అదికూడా చూసుకుని వెళ్ళిపోతే ?

'ఒరేయి లక్ష్మాయి' అన్న కేక విని ఉలిక్కిపడి స్టేషను వంక చూశాడు. ముసలి పోర్టరు రాధాయి వెంట ఎవరో పడుచు కుర్రవాడు వస్తున్నాడు. ఆ కుర్రవాడిని ఎక్కడో చూసి నట్టు వుంది. రాధాయి బ్రతుకు కూడా తన బ్రతుకు లాంటిదే. రాత్రింబవళ్లు కష్టపడి కూడబెట్టిన డబ్బు 'ఓలె' యిచ్చి రాజీని మనువు చేసుకున్నాడు. ఏటి దగ్గర మామిడి తోటలో గుడిశెలో వాళ్ళిద్దరూ కాపురం చేస్తూవుంటె చిలకా గోరింకల ల్లాగా వుండే వారవి, వాళ్ళ ప్రేమని చూస్తూవుంటే, చూడ ముచ్చటగా వుండేదని తన బాబాయి చెబుతూ వుండేవాడు. అది ఎప్పుడో తన చిన్ననాటి విషయం. ఆపూసే తనకు గుర్తులేదు. తనకు గుర్తున్న దల్లా ఎప్పుడూ నవ్వుతూ వుండే రాధాయి ఒకరోజున పిచ్చివాడులాగా జుట్టు పీక్కుని పెద్దపెట్టున ఏడుస్తూ బజారులో పరుగెత్తుకుంటూ వెడుతూవుంటె, మిఠాయి దుకాణం ప్రక్కన మల్లి పువ్వుల దుకాణంలో పువ్వుల దండలు కడుతున్న ముసలి సాహెబు అచ్చా భాయీజాన్, ఒక్కంగన దుకాణం నుంచి రోడ్డు మీదకు వచ్చి రాధాయిని కలుసుకుని

'ఏం జరిగింది రా ?' అని అడిగాడు.

'రాజీ ... రాజీ !' అని మాత్రమే అనగలిగాడు. అచ్చాభాయీజాన్ వెంట తను కూడా పరుగెత్తుకుంటూ వెళ్లాడు. నది ఒడ్డున జనం గుమిగూడి వున్నారు అందులో ఎవరో చచ్చారు అని అన్నారు. రాధాయితోబాటు తను కూడా జనాన్ని తోసుకుంటూ లోపలికి వెళ్లాడు.

రాజీ అక్క నేల మీద పడుకుని వుంది. జుట్టు చెదిరింది. బట్టలన్నీ తడిసిపోయాయి. తను మామూలుగా అక్కా అని పిలిచాడు. ఆ అక్కని చూడగానే రాధాయి చాప చుట్టలాగా పడిపోయాడు. అచ్చా భాయీజాన్ పక్కన కూర్చొని

'ఊరుకో సాయనా ఊరుకో. ఏం చేస్తాం ధైర్యంగా వుండాలి' అని ఓదారుస్తున్నాడు. కాని ఆయన కళ్ళ వెంట కూడా కన్నీరు.

తనని వెదుక్కుంటూ బాబాయి వచ్చాడు.

'ఇంటికి పద' అని అన్నాడు.

తను రాజివంక చూపిస్తూ 'అక్క' అని అన్నాడు.

'అక్క మన అందరిని అన్యాయం చేసిందిరా' అని అంటూంటే ఆయన కంఠం కూడా గద్గదమైంది.

ఎవరి వంక చూసినా కన్నీళ్లే. ఎవరి నోట విన్నా రాజీ అక్కని గురించిన మాటలే.

'ఇంటి దగ్గర పిన్ని అన్నం తింటావా' అని అడిగింది. కాని తనకు తినబుద్ధి కాలేదు ... దిగులుగా ఎన్నో గంటలు గడిచాయి.

'బోల్ హరి బోల్' అంటూ కేకలు వినిపించాయి. బయట ఆడుకుంటున్న పిల్లల్ని తీసుకుని ఆడవాళ్లు లోపలికి వెళ్ళిపోతున్నారు. తనని మాత్రం ఎవ్వరూ లోపలికి పిలవలేదు.

నిచ్చెనలాంటి దానికి కట్టేసి 'రాజీ'అక్కని నలుగురు మోసుకుని వస్తున్నారు. నిప్పుకుండ పుచ్చుకుని ముందర రాధాయి నడుస్తున్నాడు. వాడిని చూస్తే చాలా భయం వేసింది. అక్కని చూస్తే చాలా జాలివేసింది. రాధాయి ప్రక్కన అగరపత్తుల కట్ట పుచ్చుకుని అబ్బాభాయీాన్ నడుస్తున్నాడు. రాజీ అక్క వంటినిండా పసుపూ కుంకం మల్లె పువ్వులు జల్లి వున్నాయి. తమ యింటి దగ్గరకు వచ్చేసరికి వాళ్లు మళ్లీ 'హరి బోల్' అ. అన్నారు. పిన్ని గుమ్మాని ఆనుకుని ఏడుస్తూ

'హరి బోల్' అని అన్నది. రోడ్డు మీద పోయే జనం కూడా

'పాపం రాజీ పోయిందా ?' అని జాలి పడుతున్నారు. అక్కా వాళ్ళు సందు మలుపు తిరిగి వెళ్ళిపోయారు. వాళ్ళు తన కిహ కనిపించడం లేదు

తను పిన్ని దగ్గరకు వెళ్ళి 'హరి బోల్' అని అన్నారు. పిన్ని తనను దగ్గరకు తీసుకుని వెక్కి వెక్కి ఏడిచింది.

ఆరోజునుంచి రాధాయి రైల్వేస్టేషనులోనే వుంటున్నాడు. వాడు వుండే యిల్లు ఎవ్వరూ చూసే దిక్కూ దక్షతా లే: చీకి చివిక శిథిలమై సంచ భూతాలలో కలిసిపోయింది. ఈ మధ్యే సంవత్సరాలు ఎవ్వరూ ఆధారాలు కనపడ నికి రాలేదు. అబ్బాభాయీాన్ ఒక్కడూ సాయం కాలం పూట, 'రాజీ' అక్క చనిపోయిన చోట, దీపం వెలిగించి, పువ్వులు జల్లి వచ్చే వాడిని అంతా అనే అనుకునేవారు. ఎందుకు అని అడిగే సాహసం ఎవరికీ చాలలేదు. చివరకు తనే ఒక రోజున అడిగాడు.

'ఎందుకు తాతా రోజు దీపం వెలిగిస్తావు!' అని.

'అక్క వుండే చోట దీపం లేకపోతేఎల్లా? భయపడదూ !' అని అన్నాడు.

'అక్క లేదుగా'

'ఉంది లక్ష్మణ్'

'మరి కనిపించదేం !'

'కనిపించవద్దని మృత్యువు ఆజ్ఞ'

'ఇల్లా దీపం ఎంతకాలం వెలిగిస్తావు'

'వద్దని అల్లాదగ్గరనుంచి ఆజ్ఞ వచ్చేదాకా,

ఆయన మాటలు తనకు అర్థం కావు. అర్థమయ్యేటట్టు చెప్పమని అడిగే ధైర్యం తనకు లేదు. ఒకసారి మండు వేసంగిలో శుక్రవారం పూట నమాజు కని బయలు దేరిన అబ్బాభాయీాన్, సగం దూరంనుంచే తిరిగి వచ్చాడు. ప్రక్కదు కాణంలో మిఠాయి అమ్ముతున్న బొందిలీని పిలిచాడు. అతను దగ్గరకు రాగానే మెల్లగా

'పిలుపు వచ్చింది' అని అన్నాడు.

బొందిలీ రామ్ సింగు కూడా సాహెబు వయస్సే. ఆ ప్రశ్న అతనికి అర్థమైంది కాబోలు.

'వ్యవధి వుందా ?' అని అడిగాడు.

'నాలుగవ నమాజ్ దాకా'

మండు టెండలో యిద్దరూ కలిసి సదిఒడ్డుకు వెళ్లారు. రాజీ అక్క పోయినచోట మల్లె పందిలు వుంచాడు పట్టపగలే దీపం వెలిగించి అక్కడ పెట్టాడు మక్కా దిక్కై ప్రార్థన సల్పాడు.

'అల్లాహో అక్బరు అల్లాహో' అంటూ ఒక్కసారి శక్తినంతా కూడదీసుకుని నామస్మరణ చేశాడు

నాలుగవ నమాజ్ కి ఇంకొక ఘడియ వుండగా ఇద్దరూ ఇంటికి చేరారు.

'డాక్టరు ... అంటూ రామసింగ్ మెల్లగా అన్నాడు.

'ఎందుకీ పిచ్చి రామ్‌సింగ్'

'అది కాదు కాదు దాదా ...'

'ముక్తి వచ్చేరోజు వచ్చింది రాం ... నేను వెళ్లడం మంచిది'

రాంసింగు అతనివంక ఒక్క క్షణం చూసి వూరుకున్నాడు. కళ్ళ నీళ్ళు తుడుచుకుంటూ బయటకు వచ్చాడు.

బయట కనబడ్డ దృశ్యం చూసి తనని తనే మరిచిపోయాడు. ఆవూరి ఆబాల గోపాలం అక్కడే నిశ్శబ్దంగా నిలబడి వున్నారు. అందరి చూపులో ఒకే ఒక ప్రార్థన.

ఆ మహనీయుని కడసారి దర్శనం మాకు కావాలి. రామసింగు కుమారులు ఇద్దరు తోడు రాగా అబ్బాభాయీాన్ మంచాన్ని వరండాలోకి తీసుకుని వచ్చారు.

'దాదా జిందాబాద్' అని ఒక్కసారి జనమంతా అన్నారు. దాదా ముఖంలో చిరునవ్వు కనిపించింది. వాళ్లవంక కన్నెత్తి ఒక్కసారి చూశాడు.

'నేను వెడుతున్నాను' అని ఆయన అన్నాడు. ఆడవాళ్ల కంటి వెంట కన్నీరు తిరిగింది. మొగవారికంఠాలు గద్గదమయ్యాయి. దాదా చేతితో పూలచెండ యిస్తే, ఆ స్త్రీ పసుపు కుంకుమకు లోటు ఉండదని, ఆ సంసారంలో సంపద తరగదని ఆ వూళ్లో వాళ్లందరికి తెలుసు. అతి సామాన్యుడులా కనిపించే ఆయన దగ్గరకు మహా విద్వాంసులు మహనీయులు ఎందరో వచ్చి దర్శనం చేసుకొని వెళ్లేవారు. ఆయన చల్లని చూపు చూస్తే ప్రపంచమంతా మూడు పువ్వులు ఆరు కాయలు అవుతుందని అందరికి తెలిసిన నిజం ఈ రోజున ఆ చల్లని చూపు సన్నగిలిపోతోంది చందమామ మీదకు ఏదో నల్లటి మబ్బు వస్తోంది.

'దాదా మహరాజ్ కి జై' అని అంతా ఒక్కసారి అన్నారు

'పిల్లల్ని చూడ నివ్వండి' అని ఆయన అన్నాడు.

ఆడవాళ్ళంతా ఒక్కొక్కళ్ళే తమ పిల్లల్ని తీసుకువచ్చి ఆయనకు చూపించారు. సూర్యుడు పడమటి దిక్కుకు వాలిపోవడం మొదలు పెట్టాడు. ఒక్కసారి ఆయన అందరి వంకా చిరునవ్వుతో చూశాడు. హంస లేచి పోయింది.

మసీదు దగ్గరకు ఆయన్ని సమాధి చెయ్యటానికి తీసుకు వెడుతుంటె అన్ని మతాల వారు వెంట వచ్చారు. అన్ని మతాలవారు ఆయన ఆత్మశాంతికై ప్రార్థనలు సలిపారు. మరునాడు ఉదయం ఆయన భౌతిక కాయం, భూమాత వడిలోకి తిరిగి వెడుతూవుంటె ఆవూరి అబాల గోపాలం

'దాదా అమర్ హోగయె' అని అంటూ కన్నీరు మున్నీరయ్యారు.

మళ్ళీ ఏడాదికి ఆవూళ్లో అనేక మంది ఆ పసి అబ్బాభాయీన్‌లు ఆవూళ్లో వెలిశారు. మళ్ళీ పదహారు వసంతాలకి ఒక చిన్న అబ్బాభాయీన్ రామసింగ్ దుకాణం ప్రక్కన పూల దుకాణం పెట్టాడు.

కాని రాజి అక్క అస్తమించినచోట దీపం వెలిగించేవాళ్లు కరువైయ్యారు.

'ఓరేయి లక్ష్మాయి' అని మళ్ళి పిలుపు వినిపించింది.

'వస్తున్న బాబాయి' అంటూ లక్ష్మణ సింహ బదులు పలికాడు. రాధాయి వెంట ఆ కుర్రవాడు టాంగా దగ్గరకు వచ్చాడు. రాధాయి సూట్‌కేసు బండిలో పెట్టి

'ఎక్కండి బాబుజీ' అని అన్నాడు.

రాధాయి చేతులో ఒక రూపాయిపెట్టి ఆ కుర్రవాడు 'తీసుకో' అని అన్నాడు.

కూలివాడి ముఖంలో ఒక్కక్షణం సంతోషం కనిపించింది. 'రూపాయితో ఏం చేసుకోను?' అన్నే ఆలోచనకూడా మనస్సుకు మసలింది.

టాంగా కదిలి బజారులోకి వచ్చింది.

'ఎక్కడికి వెడతారు బాబుజీ' అని లక్ష్మణ సింహ అడిగాడు.

'స్మశానానికి ?'

లక్ష్మణసింహ వెనక్కి తిరిగి చూచాడు రాత్రంతా నిద్దర లేకపోవడంవల్ల బాబోలు కళ్ళు ఎర్రగా వున్నాయి మనిషి దిగులుగా వున్నాడు. హాయిగా వుండవలసిన యీ వయస్సులో యీ దిగులు దేనికో? ఏవూరి వాడో? ఎవ్వరి తాలుకో? ఇందూరు ఎందుకు వచ్చాడో!

'బండి ఆపావేం' అని బాబుజీ అడిగాడు

బండీ ముందుకు సాగింది.

మనది ఏదేశం బాబుజీ

'ఆంధ్రదేశం !'

ఆంధ్రదేశం అంటె లక్ష్మణసింహకు కొద్దిగా గుర్తువుంది. పది సంవత్సరాల క్రితం ఒక ఆంధ్రుల కుటుంబం యీవూళ్లో వుండేది. ఆ యింటాయన గవర్నమెంటు కెమికల్ ఫ్యాక్టరీలో పనిచేసేవాడు. ఆరుదారు సంవత్సరాలు యిక్కడవుండి తమదేశం వెళ్లిపోయారు.

'చా త్రాగుతారా బాబూజీ' అని టాంగా వాలా అడిగాడు.

'అక్కర్లేదు' అని సమాధానం వచ్చింది.

'రాత్రినుంచి ఏం తినలేదు బాబూజి నేను ఒక కప్పు చా త్రాగివస్తాను. గాలివేగా వెళ్ళిపోదాం' బండీ ఆపి అతను చా త్రాగటానికి వెళ్లాడు. బాబూజీ చుట్టు ప్రక్కల జనం వంక చూస్తున్నాడు.

ఊళ్లో ఎక్కడా ఏ మార్పు రాలేదు. సూర్యుడు మామూలుగా తూర్పునించే ఉదయిస్తున్నాడు. మనుష్యులు తమ తమ పనులలో మునిగి తేలుతున్నారు. ఎక్కడా ఏం మార్పు లేదు

'మీ కెవ్వరికీ హృదయాలు లేవు. మీరు మనుష్యులు కాదు. ఇంత సంతోషంగా నిర్వికారంగా వుండగలగారంటే, మీకంటే రాక్షసులు ఇంకా ఎవరు? మీరంతా కసాయివాళ్లు కనికరమంటే మీకు అర్థంకాదు. కారుణ్యమంటే మీకు తెలియదు. కంటికి కనబడే యదార్థ సత్యం మీకు అక్కర్లేదు మీకు కావలసిందల్లా అర్థంకాని మూఢ నమ్మకాలు. మీ అత్యాచారంవల్ల అన్యాయంవల్ల ఎన్ని అనర్థకాలు జరిగాయో! జరుగుతున్నాయో ఏనాడైనా ఆలోచించారా? కావాలని సర్వనాశనం చేసుకుంటూనే ఇది మా కర్మ ప్రారబ్ధం అంటూ నాశనమే జాతికి ఏనాడైనా విముక్తి విమోచన వస్తుందా!

'బాబూజీ ఎక్కడికి వెడతారు? అని మళ్ళి ప్రశ్న వచ్చింది.

'ఎన్ని సార్లు చెప్పాలి?' అని కోపంగా సమాధానం వచ్చింది. గుర్రం వీపుమీద కొరడా ఝుళ్లున మ్రోగింది. ఆగకుండా గుర్రం పరుగెత్తడం మొదలు పెట్టింది సరాసరి వెళ్ళి స్మశానం మొగదలలో ఆగింది. బండీ ఆగటం తరువాయి బండి లోంచి ఒక్క వురుకున దూకి బాబుజీ స్మశానంలోకి పరుగెత్తుకుని వెళ్లాడు.

'బాబుజీ! అంటూ టాంగా వాలా కేక బెట్టాడు. కాని అతను ఆగలేదు. ఒక్కొక్క సమాధే వెతుక్కుంటూ మర్రి చెట్టు దగ్గర క్రొత్తగా కట్టిన సమాధి దగ్గర ఆగాడు.

ఇంత అసమర్థుడవని పిరికివాడవని అనుకోలేదు మోహన్. ఏదో సాధించానుకున్నావు. కాని నువ్వు చేసిన అన్యాయంవల్ల ఎందరు నాశన మయ్యారో గ్రహించావా? ఆత్మనాశనమే నీకు యిష్టమైతే యిష్టం కావచ్చు. కాని ప్రేమ అనే భ్రమతో వంచనతో, ఒక అమాయకురాలని కూడా అన్యాయంగా నాశనం చేశావే. నువ్వే సర్వస్వమని నమ్మి నీ ప్రేమని సాధించటానికి యిది ఏకైక మార్గమనే ఆపోహతో, ఒక పవిత్రమూర్తి ఆత్మ హత్య చేసుకుంది. మృత్యుదేవతే అన్ని సమస్యలకి ముక్తి మార్గమని నమ్మిన నిన్ను ఏమనాలో తెలియటం లేదు మోహన్.

ఎందుకు మోహన్ ఇటువంటి అనర్థకపు అన్యాయపు నిర్ణయానికివచ్చావు? మనుష్యులు దూరమైనంత మాత్రాన మమతలు దూరమైపోయాయనుకున్నావా? చిన్ననాటి స్నేహితుడనే నాతో మనసు విప్పి చెప్పరాదా!'

'బాబుజీ' అంటూ టాంగా వాలా పిలిచాడు. బాబుజీ దూరంగా కట్టిన యింకొక సమాధి దగ్గరకు వెళ్లాడు.

ఎక్కడినో తెల్లటి పూవు రాయి. వయసు పూయులు మార్పుకుంటూ ఆ సమాధి మీద వాలి ఒక్కసారి ఒళ్లు విరుచుకుంది.

'శాంతీ !' అని రామం అన్నాడు.

శాంతి పలుకలేదు.

(తరువాయి 16 వ పేజీ)

## ★ అదృష్టం ఆమడదూరం ★

(18 వ పేజీ తరువాయి)

కన్నీటితో పొర్లాడే కంఠంతో రామం.

'వెళ్ళిపోయావా (పిన్ని)' అని అన్నాడు.

శాంతి లేదు ... మోహన్ లేడు ... ఇదే ఆలోచన మనస్సుని చిత్రవధ చేస్తూవుండే రామం ముఖం చేతుల్లో కప్పుకుని అక్కడే కూలబడ్డాడు.

ఆ సమాధులని గురించి లక్ష్మణసింహాకే కాదు. ఆ వూళ్లో అందరికీ తెలుసు.

అబ్బా భాయిస్ మరణించిన పద్దెనిమిది సంవత్సరాలకి ఆ వూళ్ళో యావత్తు జనాభా, మళ్ళి యింకొకసారి స్మశానానికి వచ్చింది. ఈసారి రాకకు కారణం, తమందరికీ గురువు, దైవతుల్యుడుఅయిన ఒక మహనీయుని అంతిమ యాత్రలో యీ భువి గడపదాకా సాగనంపి రావటానికి కాదు. ఒక మహాభక్తుని భౌతిక కాయానికి కడసారిగా అంజలి ఘటియించి నత మస్తకులు అవడానికి కాదు.

ఈసారి ఆ బాల గోపాలం రుద్రభూమికి వచ్చిన కారణంవేరు. ఈనాటి రాకకు కారణం భక్తి, ప్రేమ, గౌరవం, కాదు. అపనమ్మకం, ఆశ్చర్యం, కన్నులుండికూడా చూడలేని వ్యక్తులవల్ల సంఘానికి వాటిల్లె ఘోర అపచారాన్ని కన్నులారా చూడటానికి.

గతించిన వారి ఆప్తులని ఓదార్చి, సానుభూతి వాక్యాలు పలుకడానికి కాదు, వారు చేసిన ఘోర అన్యాయానికి కారణాలైన కాలకు బొమ్మని శపించటానికి.

ఒక త్రుటిలో ఒక క్లిప్త కాలంలో సర్వస్వం, సమస్తం పోగొట్టుకుని దుర్భర ఆవేదనతో, నతమస్తకులైన, ఆ నష్టజాతకులని చూసి, ఆ శాపగ్రస్తులవ్యధలో ఒక గుణపాఠాన్ని నేర్చుకుందామని వచ్చారు.

కరుణలేని కాలదేవత కరాళ హస్తంలో, ఒక త్రుటిలో వారి యవ్వన సుందర దేహాలు, రక్తపు మడుగులై, రెండు దశాబ్దులుగా ఆ రెండు కుటుంబాలమధ్య పెరిగి పెద్దదైన ప్రేమవృక్షం, లిప్తకాలం, ద్వేషాగ్నిలో మల మలమాడి బూడిదలో కలసిన విషాద గాథ చూసి, ఒక గుణపాఠాన్ని నేర్చుకుందామని వచ్చారు.

తమకు జన్మను యిచ్చిన వారి ఆజ్ఞనా? తమ హృదయాన్ని ఇచ్చిపుచ్చుకున్నవారి ప్రార్థనా? ఏది శిరసావహించాలో, ఏది మన్నించాలో తెలియక, ఆజ్ఞలకు విలువోగ లేక, మమతలను మనస్సులు మరచిపోలేక పద్దెనిమిది వసంతాలకే వ్యథలతో కలిపొయ్యి తమ గాథని రక్తపు మడుగులో వ్రాసిన ఆ అభాగ్యులని చూసి, ఆ వూరి వారంతా చక్కటి గుణపాఠమే నేర్చుకున్నారు.

ఈ అన్యాయానికి, అనర్థానికి కారణం మానవులా? దానవులా?

అబ్బా భాయిస్ అల్లాని చేరిన సాయంకాలం అసుర సంధ్యవేళలో, పడమటి దిక్కునుంచి వచ్చే రైలు, స్టేషనులో రెండు నిముషాలు ఆగి వెళ్ళిపోయింది. నిర్మానుష్యమైన ఆ స్టేషనులో రెండు కుటుంబాలు మిగిలాయి.

ఊరిలో ఆబాల గోపాలం అబ్బాభాయిస్ వెంట బయలుదేరారు. రామ్‌ధాపా ఒక్కడూ మాత్రం తనటాంగా తీసుకుని స్టేషనుకు వెళ్ళిపోయాడు. అబ్బా భాయిస్ చూడటానికి రమ్మంటె రామ్‌ధాపా ఒక్కటే సమాధానం చెప్పాడు.

'బతికున్న అబ్బాభాయిసే నాకు కావాలి'

ఆమాటకు ఆవూళ్లో వాళ్లంతా ఆశ్చర్యపడ్డారు. వాడికి మతిపోయిందని వాడి ఎదుటనే అన్నారు. ఆ మాటలలోని సత్యం లక్ష్మణసింగుకు తరువాత స్ఫురించింది. ఈనాడు అబ్బాభాయిస్‌ని గురించి తలచుకుంటె, తనస్మృతి పథంలో మసలేవల్లా లక్ష లాది మల్లెపువ్వులమధ్య శాశ్వత నిద్రపోతున్న అతని మృత్యువదనమే అతని చిరునవ్వు చిద్విలాసం అతనికు దూరమయ్యాయి.

రైలు దిగిన రెండు కుటుంబాలు, స్టేషను బయట నిలచిన ఒకే ఒక టాంగాని చూసి, ఒక్క క్షణం తటపటాయించారు.

'మీరు ఎక్కడికి వెళతారు?' అని ఆడపిల్ల తండ్రడిగాడు.

'గవర్నమెంటు కెమికల్ ఫ్యాక్టరీకంటూ మొగపిల్లవాడి తండ్రి సమాధానం చెప్పాడు.

'రండి మనమంతా కలిసి వెళదాం' అని ఆహ్వానించాడు.

'మీది ఏ వూరు' - పిల్లవాడి తల్లడిగింది

'మాది ఒంగోలు'

'మాది చీరాల' - అనంతలక్ష్మి చెప్పింది.

ఆ రెండు కుటుంబాలు కలిసి కెమికల్ ఫ్యాక్టరీకి వెళ్లారు. అక్కడ పనిచేసేవారిలో ఆంధ్రుల కుటుంబాలు యీ రెండే. ఆనాటి కానాడు ఆ కుటుంబాలు రెంటి మధ్య పరిచయం, స్నేహంగా మైత్రిగా మారింది. పిల్లల మధ్య స్నేహ మనురాగంగా మారింది. శాంతా వాళ్ల నాన్నని మోహన్ మామయ్యాని పిలిచేవాడు. ఆయన కూడ అతన్ని స్వంత మేనల్లుడు లాగానే చూసుకునేవాడు. చివరికి ఎవరూ పరాయి వాళ్లు లాగానే కనిపించేవారు కాదు. అనిపించేది కాదు.

ఇల్లా కొన్ని సంవత్సరాలు గడిచాయి. ఆంధ్రుల కుటుంబం యింకొకటి ఆ వూరు వచ్చింది. వాళ్ళ అబ్బాయి రామం శాంత యిద్దరికంటె పెద్దవాడు. ఐనా అంతా కలసి మెలసి వుండేవాళ్లు. అప్పుడప్పుడు లక్ష్మణసింహ బండీలో నది ఒడ్డుకు షికారుకు వెళ్లేవాళ్లు. నాలుగైదు సంవత్సరాలు గడిచాయి. రామం వాళ్ల కుటుంబం ఆ వూరు నుంచి వెళ్లిపోయింది.

అంతవరకూ అరమరికలు లేకుండా గడిచిపోయాయి. శాంత చీరెలు కట్టడం మొదలు పెట్టింది. పెద్ద పెద్ద సంబంధాలు రావటం మొదలు పెట్టాయి. ఆనాటి నుంచే కట్టుడులు ప్రారంభమయ్యాయి. ఇంత కాలం మమతల మాటున మరుగుపడిపోయిన కుల మత భేదాలు యీనాడు ప్రళయ రూపంలో బయటకు వచ్చాయి. ఇంత కాలం మనస్సున మసలిన

మమత ప్రేమ మమకారం అన్నీ నాశన మయ్యాయి

తోటలో మోహన్‌తో ఒంటరిగా మాట్లాడినందుకు శాంత చెంప ఛెళ్లుమన్నది.

సిగ్గు విడచి శాంత తన మనస్సులోని మాట తండ్రితో చెప్పింది.

'నువ్వు చచ్చినా సరే మా కిష్టమే అంతే కాని మనకంటె కులం తక్కువవాడితో నేను పెళ్లికి వప్పుకోను' అని సమాధానం వచ్చింది.'

'మా ఇంటికి రావద్దు మోహన్' అని నిర్మొహమాటంగా చెప్పివేశాడు.

'మామాట నువ్వు కాదంటె మేము రైలు క్రింద పడి చస్తాం' అని శాంత వాళ్ళమ్మ బెదిరించింది.

.............

"చూడు మోహన్ మనం అక్కర్లేదని యీసడించే వాళ్ళకోసం వెంపరలాడటం కంటె, మనల్ని గౌరవించే వారితోనే చెలిమి చెయ్యడం మంచిది."

నీకు అర్థంకావటంలేదు నాన్న.

దీంట్లో అర్థం కాకపోవడానికేముంది. నువ్వింకా చిన్నవాడివి, బాగా చదువుకోవాలి. నలుగురిచేత ఔననిపించుకోవాలి. ఆనాడు నువ్వు సాధించలేనిది అంటూ ఏదీ ఉండదు. ఒక్క విషయం గుర్తుంచుకో మోహన్. శాంతావాళ్ళు, కులంలో, ఐశ్వర్యంలో, అంతస్థులో మనకంటె అన్ని విధాల ఎక్కువైనవారు వారిని యీ బాంధవ్యం వల్ల మనం కించపరచడమె అవుతుంది. శాంత, నీవల్ల, అల్లరిపాలు అవటం యిష్టమేనా మోహన్! శాంతను నువ్వు నిజంగా ప్రేమిస్తే, శాంత సుఖాన్నే నువ్వు నిజంగా కోరుకుంటె శాంతను మరిచిపో, రేపు బయలుదేరి ఇక్కడి నుంచి ఏదైనా దూరప్రాంతానికి వెళ్ళిపో.

నన్ను చిత్రవధ చెయ్యకండి నాన్న!

'నేను నిన్ను ఎన్నడూ ఏం ప్రార్థించలేదు మోహన్, నా మాట విను'.

మోహన్ ఏం మాట్లాడలేదు.

'రేపు పెళ్లివారు వస్తున్నారు పిచ్చి పిచ్చి వేషాలు వేయక బుద్ధిగా వుండు'. అని శాంత తల్లి తండ్రులు గట్టిగా చెప్పారు.

'వాళ్లు రేపు రావడం కూడా లాంఛనానికే తాంబూలాలు యిచ్చి పుచ్చుకోవడం కూడా జరిగింది.'

నాన్న!

నువ్వేం చెప్పినా మేము వినము.

అంతేనా నాన్న

అంతే.

ఆరోజు రాత్రి ప్రకృతి అంతా ఆదమరచి నిదురించే వేళలో నిదురించలేని ఇద్దరు వ్యక్తులు మామిడిచెట్టు దగ్గర కలుసాగు మనస్సులోని బాధల గాధలు ఎన్నో మనస్సు విప్పి చెప్పు కున్నారు. ఈ యమ వేదన విముక్తి ఏమిటని తపించిపోయారు.

దూరంగా వెళ్లే రైలు కూత వినిపించి

ఇద్దరి మనసుల్లో ఒకే నిర్ణయం వచ్చింది.

మోహన్ను ఒక్కసారి గట్టిగా కౌగలించుకుని శాంత

భయం వేస్తోందా? అని అడిగింది.

లేదు.

మనస్సు మారదు కదా!

నాది మారే మనస్సేనా!

ఎక్కడో తొలికోడి కూసింది. ఈ జంట విడిపోయింది.

మరునాడు మధ్యాహ్నం మూడు గంటలకి ఆవూరి స్టేషనులో ఆగకుండా వెళ్ళిపోయే ఎక్సుప్రెస్ బండి, స్టేషనుకు అర మైలు దూరంలో హఠాత్తుగా ఆగి పెద్దపెట్టున ఆక్రోశించింది. నెత్తురుతో తడిసిన ఇనుప చక్రాలని చూసి డ్రైవరు కంటతడి పెట్టాడు

ఈ ఇరవై ఏళ్ల సర్వీసులో ఒక చీమకూడా నా బండీ క్రింద పడలేదు. ఆ మంచి రికార్డంతా యీనాటితో పోయింది. గాలి వాటం వల్ల వినిపించదేమోనని బండీ స్లో చేశాను ఒకటికి పదిసార్లు కూత బెట్టాను. కాని యిద్దరూ కూడబలుక్కుని ఒక్క వురుకున బండీ ముందుకు దూకితే నేనేం చెయ్యను? ఎల్లా ఆపను? సడన్ బ్రేకు వేద్దామంటే వందలాది ప్రాణాలు పోతాయే! యిప్పటికే యీ బండి నాలుగు గంటలు లేటు ఇహ యీ యాక్సిడెంటుతో అడంగుకు ఎప్పుడు చేరుతుందో? అంటూ మథన పడ్డాడు.

ఏమన్నా ఆశ వుందేమో చూడండి? అని అంటున్నారు.

రైలు దిగకుండా ఫస్టు క్లాసులో ఒక పెద్ద మనిషి

'స్టుపిడ్ సూయిసైడ్! పాయిజన్ తీసుకుంటె పోయేది.' అంటూ విసుక్కున్నాడు.

ఎవరో వచ్చారు. ఏవో పరీక్షలు చేశారు. రైల్వే పోలీసు ఒకడు శవాల దగ్గర కాపలా వున్నాడు. స్టేషనులో రవ్వంతసేపు ఆగి యాక్సిడెంటు రిపోర్టు యిచ్చి రైలు వెళ్లి పోయింది. ఇంకొక రెండు గంటలకి రెండు శవాలు గవర్నమెంటు హాస్పిటల్ మార్చురీకి చేరాయి.

పెళ్లివారిని వెంటబెట్టుకుని శాంత తండ్రి యింటికి వచ్చాడు. ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది. లక్ష్మి అని పిలిచాడు. శాంతా వాళ్లమ్మ గదిలోంచి బయటకు రాలేదు. ఆయన లోపలికి వెళ్లి చూసేసరికి ఒకమూల కూర్చొని వెక్కి వెక్కి ఏడుస్తోంది.

ఏం జరిగింది? అని ఆయన అడిగే లోపలే ఆవిడ ఒక ఉత్తరం ఆయన చేతిలో పెట్టింది.

నాన్న నేను మోహన్ వెంట చాలాదూరం వెళ్ళిపోతున్నాను. మమ్మల్ని వెతికించడానికి ప్రయత్నం చెయ్యకండి.

శాంత

పెళ్ళివారు వున్నారనే విషయంకూడా మరిచిపోయి ఆయన సరాసరి మోహన్ వాళ్ళ యింటికివెళ్ళి 'రామచంద్రయ్యా' అని పిలిచాడు. ఆయన బయటకు రాగానే 'మా శాంత నీ కొడుకు ఏం చేశాడో' అంటూ ఆ ఉత్తరం చూపించాడు.

'లోపలికి రండి' అని ఆయన అన్నాడు

'నేను రాను. ఎక్కడికి పారిపోతారో చూస్తాగా... కనిపిస్తే వాళ్ళని ప్రాణాలతో వదిలిపెట్టను.'

'మీ పిల్లను మీకు అప్పగించే బాధ్యత నాది'

'అప్పగించనంతమాత్రాన వాడు చేసిన తప్పు మరిచిపోతాననే అనుకోకు'

'నేను మా వాడికి గట్టిగా బుద్ధి చెపుతాను'

'నువ్వు బుద్ధి చెప్పటం కాదు, పోలీసు రిపోర్టు యిచ్చి వాడిని జైలుకు పంపించాలి. అప్పుడు గాని నా కసి తీరదు'

దాని వల్ల ఎక్కువ నష్టపడేదెవరో ఆలోచించారా?

అదంతా నాకనవసరం.

నా కొడుకుని జైలుకి పంపించడం వల్ల మీకు సంతోషం కలగవచ్చు దాని వల్ల ఎంత రభస గందరగోళం జరుగుతుందో, అసలైన మీ బిడ్డ భవిష్యత్తు ఎంత భీకరంగా మారుతుందో మీరు ఒక్క క్షణం ఓపికపట్టి ఆలోచించండి.

'రేపు ప్రొద్దుటి లోపల నాపిల్ల నాయింటికి రావాలి. లేకపోతే పోలీసు రిపోర్టు యిచ్చి తీరతాను' అని శాంత తండ్రి హుకుం జారీ చేశాడు. ఏమైనా తను పెద్ద ఆఫీసరు. తన క్రింద పనిచేసేవాడు, అందులో వేరే కులం వాడి కొడుక్కి తన కూతురిని యిచ్చి వివాహం చేస్తాడా! అలా చేస్తే యింకేమన్నా వుందా? తనసాటివాళ్లు తనని గేలి చెయ్యరూ? పైగా రిటైరు అయిన తరువాత తమవూరు వెళ్లిపోతే అక్కడివాళ్లంతా తనని కాకిని పొడిచినట్టు పొడవరూ? నాలుగు రోజులు దూరంగా వుంచితే యీ ప్రేమలు అవి వాళ్లే మరిచిపోతారు. అప్పుడు అన్నీ సమసిపోతాయి.

అమ్మాయి యింట్లోకి రావటానికి వీలులేదని కబురు చెయ్యడంతో వచ్చిన పెళ్ళి వారంతా తిరిగి వెళ్ళిపోయారు.

రాత్రి అంతా మోహన్ తండ్రి వూరంతా గాలిస్తూనే వున్నాడు. తనకు తెలిసిన వాళ్లందరికీ టెలిగ్రాములు యిస్తూనే వున్నాడు

రాత్రి గడిచింది. చీకటి పోయి వెలుగు వచ్చింది. కాని శాంత రాలేదు. మోహన్ కనిపించలేదు. కనిపించిందల్లా మోహన్ తండ్రికి అతను భగవద్గీతలో పెట్టిన ఉత్తరం. అది చదివిన మరుక్షణం ఆయన అక్కడ నిలువలేదు. పరుగెత్తుకుంటూ వెళ్ళి 'కృష్ణారావు గారు! కృష్ణారావుగారు అని పిలిచాడు.

'ఆ పాపిష్టి ముఖం ఏది? అంటూ శాంతా వాళ్ల నాన్న కొరడా తీసుకుని బయటకు వచ్చాడు. మోహన్ తండ్రి యిచ్చిన ఉత్తరం ఒకటికి రెండుసార్లు చదువుకున్నాడు. వణుకుతున్న కంఠంతో 'నిజమేనంటావా? ఇది నిజమేనంటావా?' అని అడిగాడు.

ఈ యిద్దరూ హాస్పిటలుకు చేరేసరికే వూరూనాడు అక్కడ ఏకమయ్యారు.

ఈ రక్తసిక్త ఖండిత మృతదేహాలు, తమ రక్తంలో, ప్రాణంలో పాలు పంచుకుని పుట్టి పెరిగిన బిడ్డలవే, అను తల్లిదండ్రులకి, పోలీసు వారిని ఒప్పించి నచ్చ చెప్పే సరికి, ఉదయం పదకొండు గంటలయింది.

ఈ పాపిష్టుల సంతానాన్ని స్మశానానికి చేరవెయ్యడానికి ఎవరికి వారికి సంకోచమే. అభ్యంతరమే అంతా చోద్యం చూస్తూ నిలబడ్డారే కాని ఒక్కరూ ముందుకు రాలేదు.

ఇంతవరకూ నిర్లిప్తతతో నిర్వికారంగా చూస్తున్న రామ్ ధాపా ముందుకు వచ్చి

'నా బండీలో ఎక్కించండి బాబూజీ' అని అన్నాడు.

'తాతా రేపటి నుంచి నీ బండీలో ఎవ్వరూ ఎక్కరు' అని ఎవ్వరో వారించబోయారు.

'ఈ వూళ్లోకి మొట్టమొదట నాబండీలోనే వచ్చారు. వెళ్లేటప్పుడు కూడా నా బండీలోనే వెళ్లాలి' అని అన్నాడు.

లాభం లేదు ముసలివాడికి పూర్తిగా మతి పోయిందని అంతా అనుకున్నారు.

'నా బిడ్డను ఒక్క సారి చూడనివ్వండి' అంటూ ఇద్దరు ఇద్దరు ఆడవాళ్లు ఏడుస్తూ వస్తున్నారు.

'ఆపండి వాళ్లని చూడనివ్వవద్దు' అంటూ డాక్టరు పెద్ద పెట్టున కేక పెట్టాడు

కాని ఎవ్వరూ వాళ్ళని ఆపలేదు. వెర్రి కేక పెట్టి మోహన్ తల్లి విరుచుకుని పడిపోయింది. ఎవరో తరుముకుని వస్తున్నట్టుగా శాంత తల్లి పరుగెత్తుకు పోవడం మొదలు పెట్టింది.

'అక్కా ఆగు' అంటూ మోహన్ తండ్రి కేక పెట్టాడు.

శాంత తండ్రి నిశ్చేష్టుడై శూన్యంలోకి చూస్తున్నాడు.

'ఆవిడని ఆపండి' అంటూ కేక పెట్టి మోహన్ తండ్రి తను కూడా పరుగెత్తడం మొదలు పెట్టాడు.

చిన్న అబ్బాస్‌భాయీస్ దుకాణంలోంచి ఒక్కంగలో రోడ్డుమీదకు వచ్చాడు.

అమ్మగారు! అమ్మ గారు! అంటూ ఆవిడని ఆపబోయాడు. ఒక్కసారి విదిలించి కొట్టింది పిల్లికూన లాగా వెళ్ళి పూల జంగడి మీద పడ్డాడు. పువ్వులన్నీ చెల్లా చెదురుగా నేలమీద పడ్డాయి. ఇంతలోనే మోహన్ తండ్రి వచ్చి కలుసుకున్నాడు.

'ఎల్లా బ్రతకను అన్నయ్యా' అంటూ పెద్ద పెట్టున ఆక్రోశించింది. ఎవరో దయగల తల్లులు ఆమెని యింటికి తీసుకుని వెళ్లారు.

రామ్ ధాపా బండీ కదిలింది.

'బోల్ హరి బోల్' అని ఎవరో అన్నారు

జనమంతా ఒక్కసారి 'బోల్ హరి బోల్' అని అన్నారు.

నీ వివాహం చేసి, నిన్నూ కోడలిని వూరేగిస్తూ వివాహ్యంకుడి వెంట ఎంతో గర్వంగా నడుద్దామని ఆశించాను. నిన్నూ నీ సంతానాన్నీ చూసుకుంటూ, నా చివరి రోజులు ఎంతో సంతోషంగా గడుపుదామని అనుకున్నాను మోహన్ ఎన్నో నోముల పంటగా లభించిన నిన్ను, నాగుండెల మీద ఎత్తుకుని పెంచిన నా చిన్న తండ్రిని యిల్లా పంపించవలసి వస్తుందని ఎన్నతూ కలలో కూడా అనుకోలేదు. ఎవరికో ఏదో ఘోర అపచారం చేశాను. అందుకనే అనుభవిస్తున్నాను' అని కుమిలిపోతూ ఆయన తన మిత్రుడి వంక చూశాడు.

ఆయన ముఖంలో బాధ కోపం కనిపిస్తున్నాయి. 'ఒక చిన్న తప్పుకు ఇంత పెద్ద శిక్ష విధిస్తావా శాంతా! మీ నాన్న నీ మేలు కోరడని ఎందుకని అనుకున్నావు! మమ్మల్ని యింత పొరబాటుగా అర్థం చేసుకున్నావా తల్లీ!!

స్మశానంలో దహనానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. మోహన్ తండ్రి తన దగ్గర ఉత్తరం శాంత తండ్రికి యిచ్చాడు. ఆయన ఉత్తరం ఒకటికి రెండుసార్లు చదువుకున్నాడు.

నాన్నకి, కృష్ణారావుగారికి,

మా యిద్దరి అనురాగం, ప్రేమ, మీ ఎవ్వరికీ ఇష్టం లేకపోవచ్చు. మేము వివాహం చేసుకోవడానికి మీకు అనేక అభ్యంతరాలు వుండవచ్చు. కాని మా యిద్దరినీ ఒకే చితి మీద దహనం చెయ్యడానికి మీకు ఏమి అభ్యంతరం వుండదనుకుంటాను. మా ప్రార్థన మన్నిస్తారు కదూ!

మీ
మోహన్.

'ఇప్పటికి వచ్చిన యీ అప్రతిష్ట చాలు' అని శాంత తండ్రి అన్నాడు.

'నీ కడసారి కోరిక కూడా తీర్చలేని అప్రయోజకుడు నాయనా నీ తండ్రి' అంటూ ఆయన కుమిలిపోయాడు.

మర్రిచెట్టు దగ్గర మోహన్, అతనికి వందగజాల దూరంలో ఈతచెట్టు దగ్గర శాంత అగ్నిహోత్రుడి పరమై పంచ భూతాలలో కలిసిపోయారు.

ఆ చీకటి పగలు గడిచి మళ్ళీ నిండుపున్నమి వచ్చింది. కాని ఆ వూళ్లో ఆ చందమామని చూసే ధైర్యం చాలలేదు.

'బాబూజీ' అంటూ లక్ష్మణ సింహ పిలిచాడు.

బాబూజీ ఏం మాట్లాడలేదు. సరాసరి వచ్చి టాంగాలో కూర్చున్నాడు.

బండి బజారులోకి వచ్చింది.

'వాళ్లెవరైనా ఉన్నారా' అని బాబూజీ అడిగాడు.

లేరు బాబూజీ .... అంతా వెళ్ళిపోయారు.

బాబూజీ ఏం మాట్లాడలేదు.

బండి స్టేషనుకు చేరింది. రాధాయి వచ్చి సూట్‌కేసు తీసుకున్నాడు.

'వెళ్లిపోతున్నారా బాబూజీ' అని అడిగాడు.

బాబుజీ ఏం మాట్లాడలేదు. లక్ష్మణసింహ చేతిలో అయిదు రూపాయల కాగితం వుంచాడు. చిల్లర కోసం అడగలేదు.

'చల్లగా పదికాలాల పాటు వుండు బాబుజీ నీదయవల్ల మా పిల్లలు రెండురోజులు కడుపు నిండా భోజనం చేస్తారు' అని లక్ష్మణసింహ మనస్సులో ఆశీర్వదించాడు

రైలు వచ్చింది. సూట్‌కేసు రాధాయి ఫస్టుక్లాసు కంపార్టుమెంటులో పెట్టాడు. బిగ్గరగా కూత కూసి రైలు కదిలింది. కోపంగా మొరిగి కుక్క కూడా రైలు వెంట ప్లాట్‌ఫారం చివరి దాకా పరుగెత్తింది. రైలు దాటిపోయింది. కుక్క మిగిలించి.

బిస్కెట్లు అమ్మే సాహెబుని చూసి 'ఆకలి' అన్నట్టు ముఖం పెట్టి తోక ఆడించింది.

సాహెబు కాలుస్తున్న బీడి పారేసి, కుక్క వంక చిరునవ్వుగా చూసి 'ఆకలి వేస్తోందా' అని అడిగాడు. అవునని సమాధానంవచ్చింది.

బొమికె లాంటి బిస్కెట్టు దాని ముందర పడవేసి, తను టీ స్టాలు లోకి నడిచాడు.


# శుభవార్త

డాక్టర్లకు సాధ్యముగాక వదలివేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును. కుష్టు, బొల్లి, కేన్సర్, క్షయ, పిచ్చి, నపుంసకత్వము, సంతానము లేనివారు కూడ శ్రీ యోగిగారి చికిత్సవలన సంపూర్ణ ఫలమును బడయగలరు

కావలసినవారికి కాయకల్ప చికిత్స చేయబడును. ఈ చికిత్స వల్ల దేహములోవున్న వ్యాధులు తొలగిపోవుటయేగాక నూతన యవ్వనము కలుగును.

వివరములు కోరువారుపోస్టుఖర్చులకుఒకరూపాయి పంపవలయును.

అడ్రసు:

యోగాశ్రమము

P. O. పెదవాల్తేరు

విశాఖపట్టణము — 3


కవిత

## సైనికా విజయోస్తు!

—తిరునగరి

దేశరక్షణమే ప్రథా
నాశయంబని తలచువాడా!
రాత్రిపగళులు సీమ జా
గ్రత్తనే పరికించువాడా—సైనికా;
పరరాజ్య సౌఖ్యంబు పరికించి
సంతసిం
పగలేని క్రూరుండు పొగరుతో
దౌర్జన్య
మును జేయ యుద్ధమంచని నాడు
వాడె అ
య్యూబు దండును పంపెనోయి
నీ సీమపై
కాశ్మీర సీమ చక్కని శోభ కోర్వలే
కయె వాడు యీ దురాక్రమణ
సాగించె, వీ
రాగ్రేసరా!అపరరుద్రుండవైనిల్వు,పో
రాటమన్నది నీ పరాక్రమంపు పరీక్ష
పగర గుండెల భీతిగొల్పిన
పౌరుషేయుల వీరజాతి
శత్రురక్తములందు కత్తిని
క్షాళనమ్మొనరించు జాతి—
నీదిరా సైనికా!
వంచించి నిన్ను, నొ
ప్పించి నాడదెవాడు
మంచికాదని యుద్ధ
మంచు రేగెను వాడు
అరుల తున్కలుగ చెం
డాడుమా సైనికా!
భరత వీరుని విక్ర
మము జూపు సైనికా!
సైనికకా విజయోస్తు!